సాక్షి
రంగారెడ్డి
ఆదివారం । 7 । జనవరి । 2024



అవకతవకలు జరిగితే..

ఎరువుల విక్రయంలో అవకతవకలు జరిగితే సహించమని తహసీల్దార్ రమేష్ కుమార్ హెచ్చరించారు. 8లో▸



మళ్లీ మోదీయే ప్రధాని

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 8లో▸



త్వరలో గ్రామ కమిటీలు

వైఎస్ఆర్ పాలన తీసుకువచ్చేందుకు త్వరలోనే ఇందిరమ్మ గ్రామ కమిటీలను వేస్తామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. 8లో▸

న్యూస్‌రీల్

ప్రజాపాలనకు 5,53,227 దరఖాస్తులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల అమలు పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 5,53,277 దరఖాస్తులు అందాయి. 16 మున్సిపాలిటీల నుంచి 2,61,807 దరఖాస్తులు రాగా, 21 మండలాలు 558 గ్రామపంచాయతీల నుంచి మరో రెండు లక్షల 91 వేల 470 దరఖాస్తులు అందాయి. వీటిలో మెజారిటీ దరఖాస్తులు రేషన్ కార్డులు, గృహలక్ష్మి, చేయూత పథకాలకు సంబంధించినవే ఉన్నాయి.

గురుకుల ప్రవేశాలకు 20 వరకు గడువు పొడిగింపు

రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి శారద

మొయినాబాద్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి శారద వెంకటేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారంతో దరఖాస్తు గడువు ముగియనుండగా దాన్ని 20 వరకు పొడిగించామన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహించొద్దు

జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్



ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో దిలీప్‌కుమార్

ఆమనగల్లు: ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదులో నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ ఫారూక్ హుస్సేన్, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. గ్రామ సభల్లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులను ఈ నెల 17వరకు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లలిత, ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీల్లో తప్పులు దొర్లకుండా చూడాలి

అడిషనల్ కమిషనర్ జాన్ శాంసన్



నమోదు తీరును పరిశీలిస్తున్న శాంసన్

మీర్‌పేట: ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన డాటా ఎంట్రీల్లో తప్పులు దొర్లకుండా చూడాలని మున్సిపల్ శాఖ అడిషనల్ కమిషనర్ జాన్ శాంసన్ ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజాపాలన వార్డు సభలను శనివారం ఆయన కమిషనర్ వాణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణను ఆయన పరిశీలించి పోర్టల్‌లో నమోదుకు సంబంధించి పొరపాట్లు జరగకుండా పలు సూచనలు చేశారు.

డీసీసీ అనుమతి లేకుండా నోటీసులు ఇస్తే వేటే

అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంగ్రెస్ పార్టీ మేయర్లు, చైర్మన్లు ఉన్న మున్సిపాలిటీల్లో పార్టీ జిల్లా శాఖకు తెలియకుండా వారిపై అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చే వారిని ఉపేక్షించేది లేదని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పేర్కొన్నారు. అనివార్యమైతే డీసీసీ అనుమతి తీసుకున్న తర్వాతే నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఆదేశాలను ధిక్కరించిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లను పార్టీ నుంచి బహిష్కరించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

నేడు 'అంతర్వాణి'

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ఆధ్వర్యంలో ఈ ఆదివారం 'అంతర్వాణి' సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరగనున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి నిఖిలేశ్వర్ తన జీవన ప్రయాణంపై వివరిస్తారు. సంఘం జంట నగరాల అధ్యక్షుడు శ్రీరాములు సమావేశానికి అధ్యక్షత వహించనున్నారు.

బంధుకు ఏదీ భరోసా!



యాసంగి పెట్టుబడికి ఎదురుచూపులు

- పోర్టల్‌లో 4,04,436 మంది రైతుల పేర్లు
- నేటికీ 1,41,492మంది ఖాతాల్లోనే నగదు జమ
- రూ.378.92 కోట్లకుగాను రూ.42.7కోట్లకు మించని వైనం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: యాసంగి సీజన్ ప్రారంభమైంది. ఇప్పటికే రైతులు వరినాట్లను ప్రారంభించారు. కానీ ఇప్పటికీ మెజార్టీ రైతుల ఖాతాల్లో నగదు మాత్రం జమకాలేదు. నవంబర్‌లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ కావాల్సి ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడింది. ఎన్నికల ముందు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు డిసెంబర్ ఆరు నుంచే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు ప్రకటించాయి. అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటినా.. ఇప్పటికీ మెజార్టీ రైతుల ఖాతాల్లో మాత్రం నగదు జమకాలేదు. దశల వారీగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. పంట సీజన్ దాటిపోతుండడం, ఇప్పటి వరకు పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు అప్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొంది.

అన్నదాతల ఆందోళన

వ్యవసాయానికి తోడ్పాటును అందించేందుకు 2018–19 ఆర్థిక సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. వానాకాలం, యాసంగి పంటలకు రెండు సీజన్లకు కలిపి ఎకరానికి రూ.10 వేల చొప్పున రైతుల ఖాతాల్లో ఏటా నగదు జమ చేస్తున్న విషయం తెలిసిందే. 2023–24 ఆర్థిక సంవత్సరం యాసంగి పంట సాయం కోసం జిల్లాలో 4,04,436 మంది రైతులు పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరి ఖాతాల్లో యాసంగి పంట సాయంగా రూ.378.07 కోట్ల నగదు జమ చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఎకరం లోపు భూమి ఉన్న రైతులు(1,41,492 మంది) ఖాతాల్లో కేవలం రూ.42.07 కోట్లు మాత్రమే జమ చేశారు. పంటకాలం దాటిపోతున్నా.. మెజార్టీ రైతుల ఖాతాల్లో ఇప్పటికీ నగదు జమకాక పోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఇంతకీ తమకు రైతు బంధు సాయం అందుతుందా..? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అనధికారిక ఆంక్షలు

వ్యవసాయశాఖ అధికారుల లెక్క ప్రకారం సాగు రైతులకు కాకుండా ఖాళీ భూములకు సైతం రైతుబంధు సాయం అందజేస్తుండటం వివాదాస్పదంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 4,84,820 ఎకరాల్లో మాత్రమే పంట సాగవుతుంది. కానీ 7,56,000 ఎకరాలకు రైతు బంధు ఇస్తుండటంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండడంతో ఈ పథకంపై ప్రభుత్వం ఆంక్షలు ఓ కారణం. మండలాల వారీగా సాగు భూములను గుర్తించి, ఆయా సాగు రైతులకు మాత్రమే రైతు బంధుకు సాయం అందజేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అంతేకాదు ఐదు ఎకరాల్లోపు ఉన్న సాగు రైతులకు మాత్రమే ఆర్థిక సహాయం అందజేయాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

వానకాలం పంటలు, వివరాలు

పంట	సాగువిస్తీర్ణం (ఎకరాల్లో)
వరి	79,215
జొన్న	14,953
మొక్కజొన్న	79,669
పెసర	245
కంది	30,040
పత్తి	1,87,200
మినుము	68
వేరుశనగ	70
ఆముదం	353
చెరకు	48
సోయాబీన్	53
ఇతర పంటలు	92,906

పెట్టుబడికి లేక ఇబ్బంది



నాకు 1.10 ఎకరా భూమి ఉంది. వానాకాలం సాగు చేశా. ప్రస్తుతం పూల సాగు చేస్తున్నా. పెట్టుబడి సాయం నెల రోజుల నుంచి వస్తోంది అంటున్నారు. ఇప్పటి వరకు అందలేదు. ప్రభుత్వ సాయం అందక పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నాం.

– పర్వతాలు, రైతు, అంతిరెడ్డిగూడ, షాబాద్

అసలుకే రావట్లే



యాసంగిలో పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నాం. నాకు 2.30ఎకరాల భూమి ఉంది. రైతుబంధు సాయం అందేలేదు. కొత్త ప్రభుత్వంలో రూ.15 వేలు అందుతాయని అనుకుంటే అసలుకే రావడంలేదు. ఎకరాకు రూ.5వేలు అయినా ఇస్తారో లేదో.

– సార ఆనంద్, రైతు, ఆలూరు, చేవెళ్ల

అప్పులు అయ్యేవి కావు



రైతులకు పాత పద్ధతిలోనే రైతుబంధు జమ చేయాలి. రైతులను వడ్డీ వ్యాపారులు దోచుకునే ప్రమాదం ఉంది. రైతుబంధు పడితే అప్పులు అయ్యేవి కావు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఖాతాల్లో పెట్టుబడిసాయం జమచేయాలి.

– ఎండీ. హఫీజ్, రైతు, ఆలూరు, చేవెళ్ల



మహేశ్వరం: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న సబితారెడ్డి

రూ.లక్ష నగదు, తులం బంగారం ఇవ్వండి

- నూతన ప్రభుత్వాన్ని కోరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

మహేశ్వరం: కొత్తగా వివాహమైన పేదింటి ఆడబిడ్డకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రూ.లక్ష నగదు, తులం బంగారం ఇవ్వాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి కోరారు. శనివారం ఆమె మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో 65 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఏడున్నర ఏళ్లలో నియోజకవర్గంలో సుమారు 16వేల మందికి పైగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా ఆర్థికసాయం అందించామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా నాయక్, తహసీల్దార్ మహ్మద్ అలీ, ఎంపీడీఓ నర్సింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఆనందం, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్‌గౌడ్, ఆర్ఐలు పావని, స్వర్ణకుమారి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం కోసమే పథకాలు

కందుకూరు: పేదల సంక్షేమానికే కేసీఆర్ పథకాలు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. శనివారం ఆమె ఎంపీడీఓ కార్యాలయంలో 108 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పథకం అమలుతో మహిళలకు నీటి తిప్పలు తప్పాయన్నారు. గత ప్రభుత్వ పథకాలను నూతన ప్రభుత్వ కొనసాగించాలని కోరారు. ఫార్మాసిటీ రద్దు ప్రకటన వెనక్కు తీసుకోవడం అభినందనీయమన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణానికి చొరవ తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ జి.శమంతప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, ఎంపీటీ ఎస్.రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్, వర్కింగ్ ప్రెసిండెంట్ మేఘనాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు చిర్రసాయిలు, కాకి దశరథ, దేవీలాల్‌నాయక్, రాజు, తహసీల్దార్ గోపాల్, డీపీఓ జ్యోతి, ఎంపీడీఓ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం జ్ఞాన సంపద: సజ్జనార్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రతి పుస్తకం ఒక జ్ఞాన సంపదేనని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కన్నడ నాట్య రంగ హైదరాబాద్ 55వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కె.నిరంజన్ రావు రచించిన 'ఫుల్ మెనీ ఎ జెమ్' అనే పుస్తకాన్ని సజ్జనార్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలని, అందులో సమాజాన్ని అవగాహన చేసుకునే అనేక విషయాలు ఉంటాయని తెలిపారు. కర్ణాటక కళల గురించి ఈ పుస్తకంలో గొప్పగా రచించారని చెప్పారు.

మూసీ సుందరీకరణకు ముందడుగు


సాక్షి, సిటీబ్యూరో: మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై ముందడుగు పడింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి ఆధ్వర్యంలో అధికారుల బృందం గుజరాత్‌లోని అహ్మదాబాద్ సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, యమునా నదిని సందర్శించింది. రెండు నదుల ఉన్నతాధికారుల తో సమావేశమై వాటి పరీవాహక ప్రాంతాల అభివృద్ధిపై చర్చించింది. శనివారం అధికారులు ఈ రెండు ప్రాజెక్టులకు అనుసంధానంగా ఉన్న ఎస్టీపీలను, వాటి సామర్థ్యాన్ని పరిశీలించారు. నమామి గంగా ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్ అశోక్‌ను కలిసి చర్చించారు.

గ్రేటర్ సిగలో మరో నగ!

5 స్టార్ ర్యాంకింగ్‌కు ఎంపికైన మన నగరం

- 'స్వచ్ఛ సర్వేక్షణ్'లో జాతీయ పురస్కారం
- ఈనెల 11న అవార్డు అందజేత

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్ఎంసీ మరో అరుదైన ఘనతను సాధించింది. బల్దియా సిగలోకి మరో నగ వచ్చి చేరింది. పరిశుభ్రత విభాగంలో నగరాలకిచ్చే పురస్కారాల్లో భాగంగా ఈసారి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు ఆహ్వానం అందినట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది. ఈసారి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల కోసం జీహెచ్ఎంసీ 5 స్టార్ సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసింది. దీంతో డిసెంబర్ 23వ తేదీ నుంచి పది రోజుల పాటు నగరంలో పర్యటించిన థర్డ్‌పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాల్ని సేకరించింది. తన నివేదికను కేంద్రానికి అందజేసింది. ఈ నెల 11వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర హౌసింగ్, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయస్థాయి అవార్డును ప్రకటించనున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీకి ఆహ్వానం అందింది. దీంతో తమకు 5స్టార్ ర్యాంకింగ్ రానున్నట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది. 'స్వచ్ఛ సర్వేక్షణ్ -2023' అవార్డుల్లో భాగంగా లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను (నేషనల్ ర్యాంకింగ్), లక్ష కంటే తక్కువ ఉన్న జనాభా నగరాలను (స్టేట్ అండ్ జోనల్ ర్యాంకింగ్) ఎంపిక చేసి అవార్డులిస్తారు. గత రెండు సంవత్సరాలుగా వాటర్ ప్లస్ సిటీగా కూడా గుర్తింపు పొందిన జీహెచ్ఎంసీ ఇప్పటికే 3 స్టార్ ర్యాంకింగ్స్‌లో ఉంది. ఈసారి 5స్టార్ ర్యాంకింగ్ పొందనున్నట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది. అయితే.. ఈ ర్యాంకింగ్‌ను కేంద్రం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



ఇప్పటి వరకు..

- జీహెచ్ఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2015 నుంచి 2022 వరకు 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో వివిధ ర్యాంకింగ్‌లు సాధించింది. వివిధ సంవత్సరాల్లో వివిధ అవార్డులు పొందింది.
- స్వచ్ఛ సర్వేక్షణ్–2018లో గ్రేటర్ హైదరాబాద్‌కు బెస్ట్ స్టేట్ క్యాపిటల్ అవార్డు లభించింది. –స్వచ్ఛ సర్వేక్షణ్–2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు దక్కింది. ఇదే సంవత్సరంలో ఓడీఎఫ్++ ర్యాంకింగ్ లభించడంతో పాటు స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డు పొందింది.
- సర్వేక్షణ్–2020 లో బెస్ట్ మెగా సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డు పొందింది. 2021 సంవత్సరంలో బెస్ట్ సెల్ఫ్ సస్టైనబుల్ మెగా సిటీ అవార్డును పొందడం ద్వారా త్రీ స్టార్ హోదాను పొందింది. ఇదే సంవత్సరంలో వాటర్ ప్లస్ సర్టిఫికెట్‌ను మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్ ద్వారా పొందింది.
- 2022 సంవత్సరంలో గార్బేజ్ ఫ్రీ సిటీ కింద త్రీ స్టార్ హోదాను పొందింది. తిరిగి ఈ సంవత్సరం కూడా రీ–సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది. జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీకి అవార్డు రావడం ద్వారా తమ బాధ్యత మరింత పెరుగుతుందని జీహెచ్ఎంసీ అధికారులు పేర్కొన్నారు.

కనబడలేదా చెత్త.. ?

ఇదిలా ఉండగా, నగరంలో ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు కనిపిస్తున్నా అవార్డులు రావడంపై నగర ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దాదాపు మూడువేలకు పైగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త కుమ్మరిస్తున్నారు. దాన్ని నిర్మూలించడంలో విఫలమైన జీహెచ్ఎంసీ అవార్డులకు ఎంపిక అవుతుండటంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో స్టార్ రేటింగ్ కోసమే జీహెచ్ఎంసీ డంపర్ బిన్లను తొలగించింది. బహుశా దానివల్లే వచ్చి ఉండవచ్చునంటున్నారు. స్వచ్ఛత అంటే కేవలం డంపర్ బిన్లు లేకపోవడమే కాదని, పరిశుభ్రంగా కూడా ఉండాలని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు.

మహా కుదుపు!

- మమత, శ్రీనివాసరెడ్డిలకు స్థానచలనం
- జీహెచ్ఎంసీలో భారీ బదిలీలు
- దీర్ఘకాలిక అధికారులకు సైతం..
- ఇద్దరు ఐఏఎస్‌లకు జోనల్ పగ్గాలు
- డీసీలకూ అంతర్గత బదిలీలు



సాక్షి, సిటీబ్యూరో: ఇప్పటివరకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపైనే దృష్టి సారించిన కొత్త ప్రభుత్వం రాజధాని నగరంలో కీలకమైన జీహెచ్ఎంసీలోనూ బదిలీలు చేపట్టింది. అడిషనల్ కమిషనర్‌గా పని చేస్తున్న జె.శంకరయ్యను ఇప్పటికే టీఎస్‌టీఎస్ ఎండీగా పంపించిన సర్కారు... తాజాగా కీలక స్థానాల్లో ఉన్న ఇద్దరు జోనల్ కమిషనర్లను బదిలీ చేసింది. వారి స్థానంలో ఇద్దరు మహిళా ఐఏఎస్ అధికారులను నియమించింది. దీంతో గ్రేటర్‌లోని ఆరు జోన్లకుగాను మూడు జోన్లలో ముగ్గురు జోనల్ కమిషనర్లు మహిళలే కావడం గమనార్హం.

ఎన్నాళ్లకు.. ఎట్టకేలకు..

ఇప్పటి వరకు తాను కోరుకున్న ప్రాంతాల్లో తప్ప ఎక్కడికీ కదలబోననే విధంగా వ్యవహరించిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమతను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం)కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో ఇటీవల జీహెచ్ఎంసీకి బదిలీపై వచ్చిన అభిలాష అభినవ్‌ను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నియమించారు. మరో ఐఏఎస్ అధికారి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ (రెవెన్యూ,ఐటీ)గా ఉన్న స్నేహ శబరీష్‌ను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా మార్చారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా జీహెచ్ఎంసీలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న బి.శ్రీనివాసరెడ్డిని ఆయన మాతృసంస్థ అయిన హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌కు బదిలీ చేశారు.

- వీరితో పాటు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ)లో ఎస్ఈగా ఉన్న వెంకటరమణను మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎంఆర్‌డీసీ)కు బదిలీ చేశారు. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు. ఊహించినట్లుగానే దీర్ఘకాలికంగా జీహెచ్ఎంసీలో కొనసాగుతున్న వారిని, డిప్యుటేషన్‌పై వచ్చి కీలక స్థానాల్లో ఉన్నవారిని ప్రభుత్వం బదిలీ చేసింది. వీరి బదిలీలకు కొంత సమయం పట్టవచ్చనే అభిప్రాయాలు వెలువడినప్పటికీ జాప్యం లేకుండా బదిలీలు చేసింది. త్వరలోనే మరికొన్ని బదిలీలు జరిగే అవకాశం ఉంది.

అంతర్గత బదిలీలు సైతం

ఎన్నికల స్పెషలాఫీసర్‌గా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వై. శ్రీనివాసరెడ్డిని ఫలక్‌నుమా డిప్యూటీ కమిషనర్ (డీసీ)గా నియమించారు. అక్కడ డీసీగా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న లావణ్యను ఫలక్‌నుమా ఏఎంసీగా అక్కడే ఉంచారు. సంతోష్‌నగర్ డీసీగా ఉన్న వి.నరసింహను కుత్బుల్లాపూర్ డీసీగా బదిలీ చేశారు. కుత్బుల్లాపూర్ డీసీ ఎ. నాగమణిని సంతోష్‌నగర్ డీసీగా బదిలీ చేశారు. డీసీ (ఫైనాన్స్)గా ఉన్న ఎల్.శ్రీలతను చార్మినార్ డీసీగా బదిలీ చేశారు. చార్మినార్ డీసీగా ఉన్న ధాకు నాయక్‌ను కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు.

మరిన్ని మార్పులు..

ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీలో త్వరలోనే పలు మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉంది. అధికారుల బదిలీలతో పాటు పనుల్లోనూ మార్పులు చోటు చేసుకునే వీలుంది. ప్రభుత్వ ప్రాధాన్యతలే మిటో స్పష్టత వచ్చాక ఆమేరకు మార్పులు జరగనున్నాయి. మున్సిపల్ పరిపాలన శాఖను స్వయంగా తానే పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మూసీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నగరానికి సంబంధించి మొదటి సమీక్ష సమావేశాన్ని ఈ నది గురించే నిర్వహించడం.. ఆ తర్వాత నిర్వహించిన సమీక్షలోనూ మూసీని ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం.

కొడంగల్‌కు వృత్తి నైపుణ్య విశ్వ విద్యాలయం



కొడంగల్‌లో ప్రభుత్వ స్థలాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న రాణి కుముదిని, వికారాబాద్ కలెక్టర్

కొడంగల్: కొడంగల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వృత్తి నైపుణ్య విశ్వ విద్యాలయాన్ని మంజూరు చేశారు. శనివారం రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డితో కలిసి కొడంగల్, బొంరాస్‌పేట మండలాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని బూల్కాపూర్ శివారులో, బొంరాస్‌పేట మండలంలో ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. స్థలం అందుబాటులో ఉన్న ప్రాంతంలో వృత్తి నైపుణ్య విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. కొడంగల్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో కలెక్టర్ నారాయణరెడ్డి విలేకరులతో మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించినట్లు చెప్పారు. ప్రస్తుతం పరిశీలన చేశామని, త్వరలో క్షేత్ర స్థాయిలో పనులు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెనింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్‌వీకే నగేష్, టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ నరేంద్రమోదీయే ప్రధాని

మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్‌: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మళ్లీ నరేంద్రమోదీ ప్రధానమంత్రి అవుతారని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌.రత్నంలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని అప్పారెడ్డిగూడలో నూతనంగా బీజేపీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎగురవేశారు. గ్రామ సర్పంచ్‌ అంబాజీ రావుతో పాటు పలువురు వార్డు సభ్యులు బీజేపీలో చేరారు. ముఖ్యఅతిధులుగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌.రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్‌ అంబాజీ రావుకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. దేశంలోనే ఏ గ్రామంలో చూసినా జాతీయ సేవా కార్యక్రమాలు నరేంద్రమోదీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో అందుతున్నాయని గుర్తు చేశారు. అలాంటి భారతీయ జనతా పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని అధిక స్థానాలను గెలిపించుకుని నరేంద్రమోదీని ప్రధానమంత్రి చేసుకునేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీలో చేసిన ఆయా వార్డు సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.


అంబాజీరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కె.ఎస్‌.రత్నం తదితరులు

అవకతవకలు జరిగితే సహించం

ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

కొందుర్గు: ఎరువుల విక్రయంలో అవకతవకలు జరిగితే సహించమని తహసీల్దార్‌ రమేష్‌ కుమార్‌ హెచ్చరించారు. శనివారం తహసీల్దార్‌ , మండల వ్యవసాయాధికారి, ఎస్సై కృష్ణయ్య కలిసి కొందుర్గు మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలతో పాటు కొందుర్గు ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించి ఎరువుల స్టాకు వివరాలు, క్రయ, విక్రయాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల వారీగా ఎరువుల విక్రయాలను పరిశీలించారు. రైతు ఒక ఎకరం విస్తీర్ణానికి గాను డీఏపీ, రెండు యూరియా బస్తాలు వేయవచ్చని, ఒకవేళ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా మరో దఫా అదనంగా ఎరువులు వేయవచ్చని వ్యవసాయాధికారి మధుసూధన్‌ సూచించారు. ఇంతకుమించి అధిక మోతాదు వినియోగించరాదని స్పష్టం చేశారు. కొందుర్గు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చెర్కుపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్‌రెడ్డి అనే రైతు 50 బస్తాల యూరియా కొనుగోలు చేయడం పట్ల అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతు ప్రకాష్‌ రెడ్డి తన పొలానికి వినియోగించాడా లేదా యూరియా పక్కదారి పట్టిందా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. రైతు పట్టాదారు పాసుపుస్తకం, సాగు వివరాలను అందజేయాలని సూచించారు.


ఎరువుల గోదాంను తనిఖీ చేస్తున్న అధికారులు

భార్య కాపురానికి రావడంలేదని..

భర్త ఆత్మహత్య

నందిగామ: భార్య కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని చాకలిగుట్ట తండాలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్‌ ప్రసాద్‌ కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన విహారి కుమార్‌(23), భార్యగౌరితో పాటు తమ్ముడు హీరోలాల్‌లు బతుకు దెరువు కోసం నందిగామ మండలం చాకలిగుడ్డ తండాకు కొన్ని ఏళ్ల క్రితం వలస వచ్చారు. వీరు స్థానికంగా ఉన్న ఓ ఐరన్‌ పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా, వీహారి కుమార్‌తో అతడి భార్య గౌరిలకు మనస్పర్థలు రావడంతో గౌరి తన సొంతూరుకు గత 10 నెలల క్రితం వెళ్లిపోయింది. దీంతో వీహారి కుమార్‌ తన భార్యను కాపురానికి రావాలని ఎంతగా ప్రయత్నించిన కూడా రాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి ఇంట్లో తమ్ముడు లేని సమయంలో ఐరన్‌ రాడుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి తమ్ముడు హీరోలాల్‌ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్‌ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్‌ ప్రసాద్‌ తెలిపారు.

అప్పుల బాధతో..

అప్పులబాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని చాకలిగుట్ట తండాలో శుక్రవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్‌ ప్రసాద్‌ తెలిపిన వివరాల ప్రకారం.. చాకలిగుట్ట తండాకు చెందిన జటావత్‌ తార్య(26) తన కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పుల విషయమై గత కొంత కాలంగా కుమిలిపోతున్నాడు. అప్పులను ఎలా తీర్చాలనే విషయమై ఇంట్లో తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి తన భార్య ప్రేమ, తల్లి మారుతో గొడవపడి వారిపై దాడి చేశాడు. వారిని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా క్షణికావేశానికి గురైన తార్య ఇంటి పైకప్పుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ప్రేమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్‌ ప్రసాద్‌ పేర్కొన్నారు.

బస్సు డ్రైవర్‌పై దాడి..

వ్యక్తిపై కేసు నమోదు

మొయినాబాద్‌: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై మొయినాబాద్‌ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మొయినాబాద్‌ మండలం మోత్కుపల్లి గ్రామానికి చెందిన ఈరుకొళ్ల సత్యనారాయణ మెహిదీపట్నం డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉ. 7.45 గంటల సమయంలో మెహిదీపట్నం నుంచి మొయినాబాద్‌కు ఆర్టీసీ బస్సు వస్తుండగా అజీజ్‌నగర్‌ చౌరస్తా సమీపంలోని హూండాయ్‌ షోరూం వద్దకు రాగానే వెనక నుంచి అతివేగంగా వచ్చిన టీఎస్‌ 11 యూబీ 6291 నంబరు కారు ఓవర్‌టెక్‌ చేసి బస్సు ముందు వచ్చి ఆగింది. వెంటనే డ్రైవర్‌ బస్సును ఆపాడు. కారు నడుపుతున్న వ్యక్తి బస్సులోకి వచ్చి అకారణంగా డ్రైవర్‌పై దాడి చేశాడు. ప్రయాణికులను సైతం బెదిరించాడు. దీంతో బస్సు డ్రైవర్‌ మొయినాబాద్‌ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

WANTED
TECHNICIANS (MRI, CT, X-Ray, Lab, AC, Hardware)
Accountants, DTP Operators & Electricians.
CONTACT IMMEDIATELY:
94901 69524, 86883 15735, 97003 70081
e-mail: pmrims@gmail.com
Dr. PATNAM MAHENDER REDDY INSTITUTE of MEDICAL SCIENCES
CHEVELLA, RANGA REDDY DIST., TELANGANA-501 503.

కుటుంబ కలహాలతో గృహిణి ఆత్మహత్య


మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు


చంచల్‌ జోషి(ఫైల్‌)

ఇబ్రహీంపట్నం రూరల్‌: కుటుంబ కలహాలతో గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిబట్ల పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శనివారం ఆదిబట్ల సీఐ రఘువీర్‌రెడ్డి కథనం ప్రకారం .. కర్ణాటక రాష్ట్రం కమలాపూర్‌ గ్రామానికి చెందిన చంచల్‌ జోషికి సంవత్సరాల క్రితం నారాయణ జోషితో వివాహం జరిగింది. వీరు జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి తుర్కయంజాల్‌లో నివాసిస్తున్నారు. వీరికి గజనందుని, రుషికేష్‌ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాఫీగా సాగుతున్న కుటుంబంలో గత కొంతకాలంగా భార్యాభర్తలు మధ్య గొడవలు జరుతున్నాయి. భర్త మానసికంగా వేధిస్తుంచే వాడని, వేధింపులు తాళలేక శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. శనివారం తుర్కయంజాల్‌లో భర్త ఇంటి ఎదుట కుటుంబ స భ్యులు ఆందోళకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చే స్తున్నట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు.

త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌

కేశంపేట: రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌ పాలన తీసుకువచ్చేందుకు త్వరలోనే ఇందిరమ్మ గ్రామ కమిటీలను వేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ అన్నారు. ప్రజాపాలన ముగింపు కార్యక్రమం మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌ మాట్లాడుతూ... వైఎస్‌ఆర్‌ పాలన మాదిరిగా గ్రామాల్లో సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ప్రారంభించిన భవనం శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చివేసినట్లు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే అలాంటి భవనం మళ్లీ నిర్మించేందుకు నిధులు అందిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

ప్రత్యేక పూజలు...

మండలంలోని వేములనర్వ గ్రామ శివారులోని నంబాయ్యగుట్టపై కొనసాగుతున్న శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కల్యాణం గ్రామ సర్పంచ్‌ మంజుల మల్లేష్‌, జ్యోతి రాధాకృష్ణ, లాస్య ఆనంద్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌

చిగురిస్తున్న ఉద్యోగుల ఆశలు

షాద్‌నగర్‌రూరల్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపాధ్యాయ, ఉద్యోగులలో ఆశలు చిగురిస్తున్నాయని ఎమ్మెల్యే శంకర్‌ అన్నారు. ప్రతి నెల 15న వచ్చే వేతనాలు ఈ నెల 5న(సకాలంలో) రావడంతో శుక్రవారం రాత్రి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు తినిపించుకొని పట్టణ ముఖ్యకూడలిలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌ మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు మహ్మద్‌అలీఖాన్‌ బాబర్‌, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం, సతీష్‌, నక్కబాల్‌రాజ్‌, టీజీ.శ్రీనివాస్‌, నర్సింలు, సోనికళ్యాణి, రాము, శేఖర్‌ పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE
■ CAR FOR SALE Maruthi S-Cross (Diesel) Hybrid Delta Bs4 model 2019 Reg2020 (77K-KM) Met Grey ,Good Condition ShowRoom F/track : 9700223688 [H-793650]

Education
■ రెగ్యులర్‌ & డిస్టెన్స్‌: డిగ్రీ, PG, డిప్లొమా, B.Tech, M.Tech, D-Pharma, B-Pharma, B.Sc (Agri), B.Sc (Nursing), B.Ed, MBA, MCA Eligible for all Govt Jobs & Further Studies. Ph: 8866977112,339. [HA-13275]

Real Estate
■ గుంటూరు మట్టుపక్కల గోరంట్ల, లాం, నల్లపాడు, JKCరోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, భాజా, కొప్పురావూరు,మంగళగిరి, తాడికొండ, రాజధానిలో అన్ని వెంచర్‌ ప్లాట్లు కొనబడును. 9948779955. [G-7970]
■ విజయవాడ (కంచికచర్ల) పరిసర ప్రాంతాల్లో ప్లాట్స్‌ అమ్మబడును. మరియు కొనబడును. Ph: 9848505014, 9440440305. [HA-14947]

COMMERCIAL
■ Dear Bidders and Concerned Parties, We regret to inform all interested parties that the tender for Super Market, advertised on 10.09.2023 by Mantri Celestia Apartments Owners Association, has been cancelled Rentals Email: Celestiaaoa@gmail.com, Contact: 8712695141. [H-801509]
■ PRAGATHI NAGAR Commercial Plot For Sale. Grand 80 Feet Width. Prime Location on 1st Road From Pragathi Nagar 100ft Main Road. Call: 7207870725. [H-787856]

■ G.Flr 800ft Commercial Space on long lease near Care Hospital MGBS Bus Depot @ Chadarghat Main Road Plenty of Parking in the Cellar & In Front of the Building. PH: 7702054695. [HA-13004]

FLAT FOR SALE
■ Affordable 3BHK Flats Near Infosys, Pocharam, Possession Within 6 Months Gated Community, Modern Amenities Visit Model Flats. Call: 9346769728. [H-788050]
■ KOHINOOR - Hi-Tech City 3BHK / West Flat for Sale 1456sft 2 Car Parkings's 28th Floor Crystal Tower , Price- 2.10cr including all-Ready to occupy - WhatsApp / Call (UK) 447881627897 [H-13260]
■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, N/F, 12th floor, 3BHK, 2,435 sft, Per sft 9,000 Ngble, Ready to Occupy, All Amenities, 2 Car Parking. Ph: 9848456899/ 9398810295. [HA-1052]

FOR SALE
■ రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, మంగల్‌పల్లి గ్రామం వద్ద సర్వే నెం. 273 లో వెంకటాద్రి వెంచర్‌ నందు ప్లాట్‌ నెం. 56, ఉత్తరం 30 ఫీట్ల రోడ్డు గల 200 చ॥గజముల ఖాళీ స్థలం అమ్మబడును. కావలసినవారు సంప్ర॥ 9652300035 [Y-784229]

FARM PLOT FOR SALE
■ ఆస్తిపరులు అంటే భూమి ఉన్నవారు ఫార్మ్‌ ల్యాండ్‌ DTCP, HMDA, 1లక్ష నుండి 6లక్షల వరకు 121 చ॥గ॥ నుండి 150 గజాల వరకు ఓపెన్‌ ప్లాట్స్‌ అమ్మకానికి కలవు. GNR ఇన్‌ఫ్రా 9059405607 [H-788263]

HOUSE FOR SALE
■ New Ind. house KK Nagar, Neredmet, G+1, 3BR, 3Bath, 2H, 2K, 120yds, 1cr.18Lac (neg.). PH: 8919456862, 6281416520. [HA-96110]
■ Meerpet, Nr TKR College, G+1 (2 BHK) Indp. Houses For Sale Total-2 Each in 100 Sq.Yds. Rs. 85 Lakhs. PH: 9059114455 / 9848340707. [HA-13272]
■ Adikmet to Vidyanagar Main Road New Commercial Building, 49 yds @ 49L, Shop at GFloor, Resi 1BHK at 1st flr. 9618252324, 9440801748. [H-793563]
■ Narayanaguda Indp. House For Sale, W/F, 327 sq.yds, G+1, Near Shanthi Theatre & Metro Station Clear Title Ph: 9533563388. [H-793564]

■ YAPRAL: East Facing, G+1 House (4 BHK-3200 Sft Build-Up Area), Constructed in 215 Sq yards Nr. Shaili Garden. PH: 8008976351. [H-788263]

LAND FOR SALE
■ కమర్షియల్‌ 100 ఫీట్ల మెయిన్‌ రోడ్‌ ఫేసింగ్‌ ఆనుకొని 440 గజాల ప్లాటు అమ్మబడును @ మహేశ్వరం. HMDA & R-1 జోన్‌. Rs. 11 వేలు గజం. ఫోన్‌: 9966521191. [H-801562]
■ Ibrahimpatnam, Karnamguda Village, Eliminedu Tata Airospace Road, 20 guntas (1/2 Acre) N/F, 60 Feet Road. Ph: 9848456899, 9848964499 [HA-989]
■ Land for sale Pocharam, Warangal Highway. East Facing. 3rd Bit 1481sq.yds Suitable Commercial Residential @60K per yd LRS full Paid, Loan Facility available Ph: 9391005628. [H-801502]

PLOT FOR SALE
■ అబ్దుల్లాపూర్‌, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్‌, పోచంపల్లి, మల్యాపూర్‌, కోహెడ, బాటసింగారం, తూప్రాన్‌ పేట్‌, తొర్రూరులలో ప్లాట్లు కొనబడును. ఫోన్‌: 8099205007 / 9441777976. [H-801508]
■ రూ.495 కే గజం నిమ్జ్‌ & ఇండస్ట్రీయల్‌ కారిడార్‌కు చేరువలో నేషనల్‌ హైవేకు 2 కి.మీ ప్లాట్‌ రిజిస్ట్రేషన్‌ మరియు కోట్లలో ఆదాయం సంప్ర: 9059862969. [HA-10996]
■ DTCP ప్లాట్లు 6,599/-కే, గజం విజయవాడ హైవే చౌటుప్పల్‌ Nr టోల్‌ ప్లాజా, & GP ప్లాట్లు 3,499/-కే గజం, RRR. ఫోన్‌: 7842408719. [HA-9974]
■ జనగాంకి దగ్గరలో Farm Land చ॥గ॥ 2100/- DTCP చ॥గ॥ 3600/- లాంచింగ్‌ ఆఫర్‌తో గలవు. భూమి విలువ తెలిసిన వారు త్వరపడి తక్కువ ధరకే Plot కొని ఆనందించగలరు. Ph: 7416591078 [H-801455]
■ బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్‌ గల రన్నింగ్‌ వెంచర్‌లో ప్లాట్స్‌ కలవు. సంప్ర॥ 7799893899 [G-3112]
■ యాచారం మాల్‌ @ సాగర్‌ హైవేకి 2 KM దూరంలో, రోడ్డు ఫేసింగ్‌, DTCP లే అవుట్‌లో గ్రీన్‌ సిటీ, చ॥గ॥ కేవలం: 6,999/- వైష్ణవి హౌసింగ్‌. Ph: 7330556666. [HA-100]
■ కొంపల్లి గుండ్లపోచంపల్లి 18 ఎకరాల లేఅవుట్‌ HMDALP No: 005084/20HMDA/1073/23 మరియు Rera no: P02200006896 కలిగిన విల్లా ప్లాట్లు, 160, 200, 262 చ॥గ॥ ధర 35,000/- బ్యాంక్‌ లోన్‌, 60, 30, 40 BT రోడ్స్‌ ఫోన్‌: 8008881747. [HA-3530]

■ 605 గ॥ల ఫార్మ్‌ ల్యాండ్‌ 4 లక్షలు, శ్రీగంధం, మలబార్‌ మొక్కలతో 12 సం॥లలో కోటిపైగా ఆదాయం. Nimz ల్యాండ్‌ మార్క్‌ నారాయణఖేడ్‌, సంగారెడ్డి. 9849768476 [H-787704]
■ గజం కేవలం 3000/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్‌ పార్క్‌ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. ఫోన్‌: 8919577389. [HA-8020]
■ Hyderabad Premium Farm Plots for Sale 5 guntas (605 Sq.yards) and above @ Pharma city 200 feet road - Kandukur - Srisailam Highway. PH: 9849692493. [H-801508]
■ Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds per Sq.yard 60000 40 Feet Road. Ph: 9347768712, 8008007786. [HA-96010]
■ 3 kms - Sainikpuri 10 kms to Secunderabad 900 X 8 Plot For Sale Suitable for Godowns, Hospitals, Service Centres. PH: 9866000749. [H-787954]
■ Yamnampet, Gatkesar, 431 Sq. yard Plot, behind Sreenidhi Institute of Sc & Tec. 18,000/- Sq Yard. Negotiable. Call: 9849100419, WhatsApp: 7660951982 [HA-13005]
■ Mallapur (Village), Vankatapur (GP), Saroornagar (M), RCI airport Road, R.R. W/F, Near Petrol Bunk. Plot No.3, 286 Sq yds Ph: 6300138100 [HA-954]
■ HMDA Layout 4 Open Plots 9,10,11 & 12 = 1099 Sq.yards at Kharmanghat, ZP Road, With 3 Side Roads For Sale. Ph: 9440788401, Only Genuine Buyers. [H-787863]
■ Chandanagar, HUDA Colony, Plot Area 400 sqyds South Facing Registered Plot Near BHEL, Hyderabad. Ph: 9110792312 / 8309781922. [HA-31464]

VILLA PLOT FOR SALE
■ New Year Offer: Mumbai Highway Facing. DTCP & RERA Approved Residential Villa Plots @ Sadashivpet, Clear title, Resale Assurance, Agents Welcome. 6304702495. [HA-1004]

VILLA FOR SALE
■ Ready to Occupy, Affordable Duplex Villas 210 Villas on 15 Acres At Cherlapally Club House & Swimming Pool Fully Operational Must See Appreciate. 9000149079. [H-787901]

Services
■ కెనడా?? విజిట్‌ & బిజినెస్‌ వీసా 30 రోజులలో ప్రాసెస్‌ చేయబడును. ఫోన్‌: 9959605797. [WB-43543]

BUSINESS SERVICE
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్‌, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్‌ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801561]

BUSINESS OFFER
■ శుభవార్త మీ పెట్టుబడికి 5yrs కు డబుల్‌ ఇస్తాము సెక్యూరిటీగా ల్యాండ్‌ రిజిస్ట్రేషన్‌ చేయబడును, రిటైర్డ్‌ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్‌ కలదు. ఫోన్‌: 7842227399. [H-787703]
■ మా బిజినెస్‌లో ప్రతి 45 రోజులకి 10 లక్షల టర్నోవర్‌ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్‌. ఫోన్‌: 9381867282 [HA-14946]
■ ద్వారక ఎంటర్‌ప్రైజెస్‌: పేపర్‌ ప్లేట్స్‌ & LED మెషీన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం.9310515624,8800496710. [H-42904]
■ 18-28 సం॥ల యువతి యువకులు, 49 K స్వల్ప పెట్టుబడిలోనే లోకల్‌ ప్రొవైడర్‌తో పర్మినెంట్‌ బిజినెస్‌ ఆదాయం. మల్టీ సర్వీసెస్‌ + ట్రైనింగ్‌ + డైలీ సపోర్ట్‌ @ 15 సం॥ల నమ్మకమైన నెట్వర్క్‌ సంప్ర W.W.I Hyd Ph: 9908743603 [HA-2583]
■ గో ఆధారిత పూజా ప్రొడక్ట్స్‌ (అగర్‌ బత్తి, సాంబ్రాణీ కప్స్‌, దూప్‌ స్టిక్స్‌ etc) గల కంపెనీకి పార్ట్‌నర్స్‌, అనుభవంగల సేల్స్‌ మెన్స్‌ కావలెను. ఫోన్‌: 9398474792. [H-793400]
■ ఉన్నత స్థాయి వ్యక్తుల వద్ద లభించే బోనస్‌, రవ్వ, బొచ్చ, రొయ్యలు, కొర్రమీను మరియు సముద్రపు చేపలు మంచి Qualityతో అర్హులకు హోల్‌సేల్‌ రేట్లకే సప్లై చేయబడును. Ph: 9885409786/ 8807392629 [H-793447]
■ రిటైర్డ్‌ ఉద్యోగులకు శుభవార్త. మీ పెట్టుబడి 5 సం॥లలో డబుల్‌, సెక్యూరిటీగా ల్యాండ్‌ రిజిస్ట్రేషన్‌ చేయబడును. సంప్ర: 9989781888, 9959781888 [HA-95945]
■ I Need Good Investors for my Well Running Dairy farm, Further Expansion Need Good Investors Interested. Call: 9866549820. [HA-31280]
■ We Are Ready To Invest Long Term Projects All Over The World. Call: +91 8754809650. [HA-7025]

SECOND SALE
■ Led TV Office Furniture Aluminum Partition Wanted Sale Boys & Girls, 2 BHK Flat Dilsukhnagar & 500 Square yard, Moinabad For Sale. PH: 9963873279. [H-787869]

INSURANCE
■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్‌ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు పొదుపు చేయండి. పెన్షన్స్‌, పిల్లల మనీబ్యాక్‌ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్‌ హెల్త్‌ పాలసీ కొరకు, శ్రీరామ్‌ చిట్స్‌ & డిపాజిట్‌ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-12595]

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, Dubbasi Manish Kumar, H.No. 7-3-98, Beside Shivalayam, Ferozguda, Balanagar, Hyderabad, T.S., have changed my name from Dubbasi Manish Kumar to PENNAGARAM MANISH KUMAR for all records purpose. [HA-96125]
■ I, Lekha Ramachandran R/o Flat no 502, Roshini Towers, Chandragiri Colony, Sainikpuri, Hyd-500094, Wide Pasport No. G2418274 Have Changed My Name LEKHA MENON for All Records. [H-787953]

CHITS
■ కవీంద్ర, వామన చిట్‌ ఫండ్‌లో 1 లక్ష నుండి 25 లక్షల Vacant & ఫ్రెష్‌ చిట్స్‌ కలవు. ఫైనాన్స్‌ సౌకర్యం కలదు. Ph: 9492027245, 7660990612. [H-801461]

OLD AGE HOME
■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్‌, ECIL, Hyd సంప్ర: 9949520296, 7981467036. [H-788123]

TOURS & TRAVELS
■ సాయి టూర్స్‌: Feb 22 కేరళ మున్నార్‌, గురువాయూర్‌, త్రివేండ్రం Mar 2 రామేశ్వరం మధురై, MAR12 రాజస్థాన్‌ టూర్‌. 9848664831 [HA-10841]
■ 16/3 శ్రీలంక యాత్ర 7 రో॥, 22/3 రామేశ్వరం యాత్ర 9 రో॥, 10/5 కాశీ, నేపాల్‌, ముక్తినాథ్‌ యాత్ర 13 రో॥, మే, జూన్‌లో చార్‌ధామ్‌, అమర్‌నాథ్‌ యాత్ర. జంగం ట్రావెల్స్‌ స్వామి. 9704841370, 9491010560. [HA-12598]

Wanted
■ సేల్స్‌ ప్రమోటర్‌/బాయ్‌ కావలెను. ప్రముఖ మొబైల్‌ షాప్‌లో పనిచేయడానికి జీతం: 20–25 వేలు Madhapur. ఫోన్‌: 9885017979. [HA-31485]
■ రైల్వే ప్రాజెక్ట్‌ నందు పనిచేయుటకు కనీసం 2 సంవత్సరాల అనుభవం గల సివిల్‌ ఇంజినీర్‌ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. సంప్ర: 9133181217 / 8919050830. [H-801565]
■ అర్జెంట్‌ సెక్యూరిటీ గార్డ్స్‌ (M/F) మాదాపూర్‌, కోకాపేట్‌ జూబ్లీహిల్స్‌ & బంజారాహిల్స్‌ ఏరియాల కొరకు కావలెను (12 గం॥ డ్యూటీ) సంప్రదించండి. 7675830044/ 7013840942 [H-787952]
■ ప్రముఖ Logistic Companyలో పనిచేయుటకు కంప్యూటర్‌ నాలెడ్జి కలిగి, హిందీ మాట్లాడగల Female స్టాఫ్‌ కావలెను Q: DEG, JNTU పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్‌: 9182922576. [H-801564]
■ హాస్పిటల్‌ క్యాంటీన్‌లో పనిచేయుటకు సర్వీస్‌ బాయ్స్‌ కావలెను. జీతం: 12వేల వరకు. ఫ్రీ వసతి + భోజనం. వివేకానంద హాస్పిటల్‌ క్యాంటీన్‌, CM క్యాంప్‌ ఆఫీస్‌ ప్రక్కన, బేగంపేట్‌. ఫోన్‌: 9247192984 [H-793677]
■ ఇంటర్‌, Bi.pc, Bcom MEC ట్యూటర్స్‌, టీచర్స్‌, రిసెప్షనిస్ట్‌, టెలికాలర్‌, కలెక్షన్స్‌ MKTG యాంకర్స్‌, DTP, హెల్పర్స్‌, డ్రైవర్స్‌, సూ॥వైజర్‌, మేనేజర్స్‌, జీ॥ 15-20K, ఫ్రీ రూం మీల్స్‌. ఫోన్‌: 9505288777. [H-788185]
■ త్రివేణి హోంకేర్‌ హైదరాబాద్‌ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్‌/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793674]
■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Expe. Certified నర్సులు (GNM, B.Sc నర్సింగ్‌) వారు కావలెను. వ+భో+ జీతం కాల్‌ / వాట్సాప్‌ © 98850 25559, 98853 99999 [B-600]

■ మల్కాజిగిరిలో జ్యూట్‌ / కాన్వాస్‌ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ+నెలనెలా జీతం. ఫోన్‌: 9063771065. [HA-96120]
■ విజయవాడలో A/C & Coolers రెంటల్‌ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్‌-3, డోర్స్‌ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్‌ / భోజనం / వసతి ఫ్రీ. © 91771 77244 [B-1255216]
■ అమీర్‌పేట్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ ఆఫీసర్‌ 12 గం॥ డ్యూటీ. జీ: 18,500 వేలు, ASOలు జీ: 15,500, సెక్యూరిటీ గార్డ్స్‌ జీ: 14000, ESI + PF కలదు. 7032086797, 9949830907. [H-787709]
■ MARAM VENKA REDDY INFRA రియల్టీ గ్రూప్‌ హైదరాబాద్‌, మహబూబ్‌నగర్‌, నాగర్‌కర్నూల్‌లో పనిచేయుటకు మార్కెటింగ్‌ మేనేజర్స్‌ మరియు సివిల్‌ ఇంజనీర్స్‌ కావలెను. సంప్ర: 9618898268, 9849000978. [J-720225]
■ ప్రముఖ ISO Certified హౌస్‌ కీపింగ్‌ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల GM-ఆపరేషన్స్‌, ఆపరేషన్స్‌ మేనేజర్స్‌, ట్రైనింగ్‌ మేనేజర్స్‌, ఫీల్డ్‌ ఆఫీసర్స్‌, ఎగ్జిక్యూటివ్స్‌ కావలెను. ఫోన్‌: 7671954016, 7671954014. [HA-13002]
■ రామకృష్ణ గ్రూప్‌ (AP&హ్యాదీల్లీNo-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవక ఇంటి/వంట పని, బేబికేర్‌కి M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21 వేల. ఏజెంట్లకు 5వేలు కమీషన్‌. ఫోన్‌: 9281452763/9989371122. [H-787768]
■ ముంబై హైవేలోని మా సంస్థ నందు 1001 ఎకరాల గేటెడ్‌ కమ్యూనిటి DTCP & రేరా మరియు బ్యాంకు లోన్‌తో రిసార్ట్స్‌ ఉన్న కంపెనీకి అనుభవం ఉన్న "మార్కెటింగ్‌ డైరెక్టర్స్‌" కావలెను. కలలో కూడా ఊహించని ఇన్సెంటివ్స్‌ + గిఫ్ట్స్‌ + అవార్డ్స్‌ + ఫారిన్‌ ట్రిప్స్‌. 9133699328. [HA-111]
■ Nest Infra Developers కొరకు మార్కెటింగ్‌ చేయుటకు ఏజెంట్స్‌ కావలెను Age: 18–35, జీతం: 15,000 & కమీషన్‌, హబ్సిగూడ, Hyd. 7672099306. [H-788183]
■ ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ కంపెనీలో Part/Full టైమ్‌ Sr. Marketing Associates కావలెను. రిటైర్డ్‌ ఎంప్లాయిస్‌ & Women for Tele Marketing. కమీషన్‌ Based only. Off: L.B.Nagar. Ph: 9010666696. [H-801456]
■ రామకృష్ణ గ్రూప్‌ (AP&హ్యాదీల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవక వంట/ఇంటి పని, బేబికేర్‌కిMFవర్కర్లు కా॥భో+వ+జీతం 15-21 వేలు. ఏజెంట్లకు5వేలుకమీషన్‌.9052671122/9133271122. [H-787758]
■ పూజిత హోంకేర్‌: పేషెంట్లు, బేబీకేర్‌, ఇంటి / వంట పని చేయుటకు స్త్రీలు, పురుషులు, కేర్‌ టేకర్స్‌ కావలెను. రూం+భోజనం ఫ్రీ. జీతం: 15–20 వేలు. ఫోన్‌: 8801821210. [H-793577]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్‌, నర్సులు, ఆయాలు, వార్డ్‌ బాయ్స్‌, కాంపౌండర్స్‌ భార్యాభర్తలు కావలెను. ఫోన్‌: 9391036931, 9246585901. [HA-12597]
■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్‌, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును. 20-40 సం॥ స్త్రీ/పు వర్కర్స్‌ కావలెను. (పేషెంట్స్‌ని మా హోమ్‌లో ఉంచుకొని సేవ చేయబడును. ఫోన్‌: 6309807798 / 9121099519. [H-801555]
■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్‌, కలకత్తా, అహ్మదాబాద్‌ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు క్షమకేర్‌ కొరకు , టెలికాలర్స్‌/ఆఫీస్‌ స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ హైదరాబాద్‌. © 92814 52836, 92814 52837. [B-1255406]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్‌ అయి ఆడ/మగ పార్ట్‌/ఫుల్‌ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657. [HA-12594]
■ పనివారు కావలెను. హైదరాబాద్‌, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788234]
■ Wanted Collection boys age above 25. PH: 9395559626, 9652334426. [HA-96116]
■ Sr & Jr. Technicians, Helpers Fresher / Exp. Required For "Metro Elevators Lift Co. Walk in Between 10 am to 1 pm on 8,9 of January, 2024." Metro Elevators, H.No. 3-4-130/1 to 5, Hima Apartments, Street No 5, Barkathpura, Lingampally, Hyderabad 500027. PH. 9391393612/9391393692 [H-788239]
■ Wanted Photo Shop Designers and Flexi Machine Operators Good Salary. HMT Road Chintal, Hyd. PH: 7399689999. [H-793675]
■ Wanted Female Tele Callers and Computer Operators. Good Salary. Contact: 9381358331. [HA-13283]
■ WANTED CIVIL ENGINEERS for Hyderabad with 5 to 10 yrs exp in Tenders & ACCOUNTANTS with 5 yrs exp for Granite company at Prakasam District cont: email: vbmhyd@yahoo.com & vbmpvtltd@yahoo.com [H-787903]
■ Wanted Advocates, Accountants, Architects, Document Writers. Required for Real Estate Office in Kusugundla Key Realcon PVT. LTD. PH: 9848587777. [H-788124]
■ Meeseva & all online Services. Required experienced Operator M/F, age below 40 yrs. Near Khairalabad. Cont: 8688427033. [H-788267]
■ Required Supervisors 2 Nos, Housekeeping Boys 3 Nos & Receptionist 2 Nos For Ruputed Hotel, At Sec-bad. Resume Send by WhatsApp PH: 9000077499. [HA-1060]
■ Wanted Vice-Principal, Social, English, bio/ Phy-Science, P.E.T, Hindi, Comp for Classes 6th to 10th, English, Science Social for 1st to V th Class Nadergul, Kongara. 8790190846, 8977683579 [H-787707]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్‌
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్‌ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక: ఇక్కడ మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్‌ సెంటర్స్‌

దిల్‌సుఖ్‌నగర్‌	9912348016	రాజేంద్రనగర్‌	9010202372
ఎల్‌.బి.నగర్‌	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్‌	9951602997
సికింద్రాబాద్‌	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్‌	9705144457	చందానగర్‌	9010213322
అమీర్‌పేట్‌	9505507563	ఉప్పల్‌	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్‌, రోడ్‌ నెం.1, బంజారాహిల్స్‌, హైదరాబాద్‌ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453